క్లుప్తంగా

కమిషనర్లతో నేడు ఆర్డీ సమీక్ష

రామచంద్రపురం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఆరు మున్సిపల్ కమిషనర్లతో స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నేడు మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమీక్షలో మున్సిపాలిటీల్లోని పలు సమస్యలపై ఆర్డీ చర్చించనున్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బదిలీపై వెళ్తున్న తపాలా ఉద్యోగికి సన్మానం



శివయ్యను సత్కరిస్తున్న రిక్రియేషన్ క్లబ్ సభ్యులు

మండపేట: పట్టణ పోస్టాఫీసులో పోస్టల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించిన జి. శివయ్య ఏలూరుకు బదిలీ అయ్యారు. ఇక్కడి ఉద్యోగులు ఆయనను సన్మానించి వీడ్కోలు పలికారు. స్థానిక తపాలా కార్యాలయంలో పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఆయనను సత్కరించారు. పోస్టుమాస్టర్ ఎంవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన ఉద్యోగులంతా కలిసి శివయ్యకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో కేవీ నారాయణరావు (బాబి), కొండపల్లి సూర్యనారాయణ, ఎండీఎం షరీఫ్, విశ్రాంత ఉద్యోగి టపా పుల్లేశ్వరరావు, జి. వెంకట్రావు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేగేటులో వృద్ధుడి మృతదేహం



గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం

మండపేట: మండలంలోని కేశవరం రైల్వేగేటులో గుర్తు తెలియని 80 ఏళ్ల వృద్ధుడి మృతదేహం లభ్యమైంది. స్థానికులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మృతుడు గ్రామంలో యాచక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తాడు. మృతుని బంధువులు ఎవరనేది తెలియక పోవడంతో గ్రామస్తులు రైల్వే, రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ ఘటనతో తమకు సంబంధం లేదని రైల్వే పోలీసులు చెప్పడంతో రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం



సత్యనారాయణ కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న వెంకన్నబాబు తదితరులు

రాయవరం: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం పలువురు కలిసి ఆర్థిక సాయం అందజేశారు. గత నెల 24న మోటార్ సైకిల్ అదుపుతప్పి కిందపడడంతో రాయవరానికి చెందిన యామాలవలస సత్యనారాయణ తీవ్రంగా గాయపడ్డాడు. కాకినాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సత్యనారాయణకు గ్రామానికి చెందిన దుర్గాపు వెంకన్నబాబు ఆర్థిక సాయం అందజేయాలని నిర్ణయించారు. తనతో పాటు తన స్నేహితుల నుంచి సేకరించిన రూ.27,500లను బాధితుడి సోదరి ఈగలపాటి వెంకటలక్ష్మికి సోమవారం వెంకన్నబాబు అందజేశారు. బాధితుడికి వైద్య సహాయం నిమిత్తం ఈ సొమ్మును సేకరించి అందజేసినట్లు వెంకన్నబాబు విలేకరులకు తెలిపారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

కాజులూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుపానుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి వి.అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని కాజులూరు, చేదువాడ, బందనపూడి తదితర గ్రామాల్లో ఏఓ పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు. బందనపూడిలో ఆయన మాట్లాడుతూ ఫెంగల్ తుపాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. మండల గ్రామాల్లో వరి కోతలు దాదాపు పూర్తి కావస్తున్నాయని ఇంకా మాసూళ్లు నిర్వహించే రైతులు వర్షాల సమయానికి పంట పనలపై ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. పొలాలలో కుప్పలుగా వేసిన వరిపంటపైనా, ధాన్యం రాశులపైనా గడ్డి, బరకాలు కప్పి ఉంచాలన్నారు. వరి కుప్పలపైనా, ధాన్యం రాశులపైనా పడిన వర్షపునీరు బయటకు పోయేలా చుట్టూ కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒక వేళ వరి పనలు, ధాన్యం నీట తడిసి ఉంటే గింజ మొలకలు రాకుండా ఉండేందుకు ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని (లీటర్ నీటికి 50 గ్రాముల చొప్పున ఉప్పు కలిపిన ద్రావణం) చల్లుకోవాలన్నారు. తుపాను వెళ్లిన తర్వాత నారుమడులు చల్లుకునే విధంగా రైతులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.

‘కూటమి’ పాలనలో అన్నదాతల సతమతం

- ఖరీఫ్ ప్రారంభం నుంచీ ప్రకృతి వైపరీత్యాలు
- వరుస వర్షాలతో తగ్గిన దిగుబడి
- పెట్టుబడి సాయం ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం
- సమస్యలమయంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ



వెదురుమూడిలో ఆరుబయట బరకంతో కప్పి ఉంచిన ధాన్యం రాశులు

కపిలేశ్వరపురం: అండదండలందించే నాయకుడు అధికారంలో ఉంటే ప్రజల్లో ఉండే మానసిక ఉల్లాసమే వేరు. ప్రజలు అవకాశం ఇచ్చిన ఐదేళ్లూ చేయదల్చిన సేవకు ఓ ప్రణాళిక రూపొందించుకుని పక్కాగా అమలు చేస్తాడు. అందుకోసం తగిన వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంటాడు. ప్రజలకు అందజేస్తానన్న సాయానికంటూ ఓ తేదీ ప్రకటిస్తాడు. ఠంచనుగా సాయాన్ని లబ్ధిదారుని ఖాతాకో ఇంటికో వెళ్లి అందజేస్తాడు. 2019–24 వరకూ అదే జరిగింది. ఐదేళ్ల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రైతులు భరోసాతో బతికారు. ఎన్నికల్లో ఎలాగన్నా గెలవాలన్న కాంక్షతో కూటమి నేతలు నోటికొచ్చిన వాగ్దానాలిచ్చారు. కారణాలేమైనా కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది. 150 రోజులైనా రైతుకు చిల్లిగవ్వ కూడా సాయమందని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతుల సమస్యలూ, 2024–25 ఖరీఫ్ సాగు తీరుతెన్నులపై ఈ కథనం...

రెండు నియోజకవర్గాల్లో వరి సాగు ఇలా...

మండపేట మండలంలో 16,192 ఎకరాల్లో వరి సాగు చేయగా 15,875 ఎకరాల్లో వరికోతలు పూర్తయి, 15,700 ఎకరాల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇప్పటి వరకూ రూ.33.97 కోట్ల చెల్లింపులు చేశారు. కపిలేశ్వరపురం మండలంలో 15,779 ఎకరాల సాగుకు గానూ నూరు శాతం కోతలు పూర్తయ్యాయి. 11వేల ఎకరాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యింది. కాజులూరు మండలంలో 18,211 ఎకరాలకు గానూ 16,312 ఎకరాల్లో కోతలు పూర్తయి 4,894 ఎకరాల్లో కొనుగోళ్లు పూర్తి చేశారు. 2,579 మెట్రిక్ టన్నుల ధాన్యానికి చెల్లింపు పూర్తి చేశారు. కె.గంగవరం మండలంలో 15,656 ఎకరాలకు గాను 15559 ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. 9,090 ఎకరాల్లోని ధాన్యం కొనుగోలు చేశారు. 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి చెల్లింపులు చేశారు.

దిగుబడితో రైతు దిగాలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు తొలి పంట చేతికొచ్చింది. పైకి ఆర్భాటంగా వరికంకులు కనిపించినప్పటికీ కోసి సంచుల్లో వేసి తూచాక రైతు దిగాలు చెందాడు. గత ఖరీఫ్‌తో పోలిస్తే ఎకరాకు 8 నుంచి 10 బస్తాలు దిగుబడి తగ్గింది. రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో సుమారు 160 పంట దిగుబడి ప్రయోగాలు చేపట్టగా ఎకరాకు 22 నుంచి 30 బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చింది.

తొలినుంచీ వర్ష ప్రభావాలు

ఈ ఏడాదిలో జూలైలో ఖరీఫ్ వరినాట్లు వేయగా వర్షాలు జోరుగా పడ్డాయి. ఈశాన్య రుతుపవనాల కారణంగా జూలై, ఆగస్టులలో వరుసగా వర్షాలు కురిశాయి. దాంతో నారుమడులు దెబ్బతిన్నాయి. ప్రత్యామ్నాయాలతో దెబ్బతిన్న మడులను రైతులు బాగు చేసుకున్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన వర్షాలు రైతులకు లాభిస్తాయనుకున్నప్పటికీ చేను ఎదుగుదలకు ఎరువులు వేసేందుకు ఇబ్బందులు ఎదురయ్యాయి. అక్టోబర్ 20న ఉపరితల ఆవర్తనం కారణంగా కురిసిన వర్షాలకు వరిగింజ పాలుపోసుకునే దశలో దెబ్బతిన్నది. ప్రస్తుతం కోతలు కోసుకుని రైసుమిల్లులకు ధాన్యాన్ని తరలించుకుంటుండగా ఫెంగల్ తుపాను విరుచుకుపడ్డది. దాని ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు కొంతమేర ధాన్యం తడిసి ముద్దవుతోంది. తేమ శాతం 17కి ఉంటేనే కాని గిట్టుబాటు ధర చేతికందని పరిస్థితిలో రైతు కొట్టుమిట్టాడుతున్నాడు. ఇటీవల కొనుగోళ్ల ప్రక్రియ మందగించడంతో రైతులు వర్ష ప్రభావానికి గురయ్యారన్న వాదన ఉంది.

లోపించిన పారదర్శకత

ధాన్యం అమ్మే సమయంలో బడా రైసుమిల్లు యాజమానులు, దళారులకు పండగే. వారి నుంచి రైతులకు మేలు చేయాలన్న లక్ష్యంతో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టింది. ప్రతి గింజకూ ప్రభుత్వమే బాధ్యత వహించి కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టింది. అందుకోసం పీఏసీఎస్, రైతుభరోసా కేంద్రాల సిబ్బందికి మార్గదర్శకాలు ఇచ్చింది. దళారుల ప్రభావం లేకుండా విజయవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నడిచింది. కూటమి ప్రభుత్వం వచ్చి నచ్చిన రైసుమిల్లుకు అమ్ముకోవచ్చన్న సాకుతో దళారీ వ్యవస్థకు మళ్లీ తెరలేపింది. సాంకేతిక సమస్యల కారణంగా రైతుల్లో ఉన్న అసహనాన్ని సాకుగా తీసుకుని ప్రస్తుత ఖరీఫ్ పంటలో అత్యధిక భాగాన్ని రైసు మిల్లుల ద్వారానే కొనుగోలు జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు కొనుగోలు ప్రశ్నార్థకంగా మారింది.

అందని రాష్ట్ర ప్రభుత్వ సాయం

అధికారంలోకి రాగానే ప్రతి రైతు కుటుంబానికీ అన్నదాతా సుఖీభవ పేరుతో రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తానని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ గుప్పించింది. ఖరీఫ్ సాగు ముగిసిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి చిల్లిగవ్వ కూడా సాయమందలేదు. పీఎం కిసాన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రూ.2 వేల చొప్పున రెండుసార్లు సాయం మాత్రమే అందింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కేంద్రం రూ.6 వేలు ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.7,500 అదనపు సాయం అందించేది. అదిసైతం పంట సాగు ప్రారంభ సమయంలోనే తేదీని ప్రకటించి మరీ సాయమందించింది. రాష్ట్ర ప్రభుత్వ సాయంపై నీలినీడలు అలముకున్నాయి. రాష్ట్రంలో పీఎం కిసాన్ లబ్ధిదారులు 41 లక్షలు మంది ఉండగా వారందరికీ రాష్ట్రం ఇస్తానన్న సాయం సొమ్ము కోసం రూ.5,740 కోట్లు అవసరమవుతుంది. ఇటీవల రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి కేవలం రూ.1020 కోట్లు మాత్రమే కేటాయించింది.

బాలకా.. మేలుకో..

బైక్‌లపై విచ్చలవిడిగా బాలల డ్రైవింగ్



కోటిపల్లి, కాకినాడ రహదారిలో ఒకే బైక్‌పై కిక్కిరిసి వెళుతున్న బాలురు

కాజులూరు: వాహనాలు అజాగ్రత్తగా నడపడం వలనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రక్షణ విభాగం నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు విధిస్తోంది. అయినప్పటికీ వాహన చోదకులు లక్ష్యపెట్టడం లేదు. గ్రామాల్లో సైతం బాలబాలికలు లైసెన్సులు లేకుండా వాహనాలు నడుపుతూ తోటి ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రహదారులపై మైనర్ బాలబాలికలు లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే పోలీసులు వారి తల్లిదండ్రులను పిలిచి హెచ్చరించాలని వారు లక్ష్యపెట్టకుండా సమస్య పదే, పదే పునరావృతమైతే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఇటీవల పోలీసు శాఖను ఆదేశించింది. అయినప్పటికీ పోలీసులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవటంతో మైనర్లు వాహనాలు నడపటం ఎక్కువయిందని స్థానికులు విమర్శిస్తున్నారు. మైనర్ బాలబాలికలు అనుభవం లేకుండా రోడ్లపై వాహనాలను నడపటంతో పలుమార్లు ప్రమాదాలు జరిగి వారు తీవ్రంగా గాయపడటమే కాకుండా ఇతరులను గాయపరచిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసులు స్పందించి లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే బాల, బాలికలను పట్టుకుని వారిలో అవగాహన పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

వైభవంగా పోలి స్వర్గం దీపోత్సవం



రాయవరం రాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న పురోహితుడు



సోమేశ్వరంలో పోలి దీపాల పూజలు చేస్తున్న భక్తులు

రాయవరం: కార్తిక మాసం ముగిసింది. చివరి రోజైన సోమవారం వేకువ జామునే మహిళలు పోలిస్వర్గం దీపోత్సవం నిర్వహించారు. పోలిస్వర్గం నాడు దీపాలు వెలిగిస్తే స్వర్గానికి వెళతారనే పురాణగాథ ఉంది. వేకువజాము నుంచి మహిళలు దగ్గర్లో ఉన్న కాలువల వద్దకు వెళ్లి పోలిస్వర్గం పూజలు నిర్వహించారు. రాయవరం, మాచవరం, సోమేశ్వరం, చెల్లూరు, వెంటూరు, నదురుబాద, కూర్మాపురం, కురకాళ్లపల్లి, వెదురుపాక తదితర గ్రామాల్లో వేకువ జామునే పురోహితులు మహిళలతో సామూహిక పూజలు చేయించారు. పూజల అనంతరం అరటిడొప్పల్లో దీపాలు ఉంచి వాటిని గంగమ్మ ఒడిలో వదిలి దీపాలకు నమస్కరించారు.అనంతరం శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కిటకిటలాడిన శివాలయాలు..

మండలంలోని పలు శివాలయాలు వేకువజాము నుంచి భక్తులతో కిటకిటలాడాయి. పోలి దీపాలను వదిలిన అనంతరం భక్తులు శివాలయాలకు వెళ్లి దీపాలు వెలిగించి పూజలు చేశారు. కార్తిక మాసం ముగియడంతో భక్తులు అధిక సంఖ్యలో శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండలంలోని చారిత్రక శివాలయాలైన సోమేశ్వరంలోని శ్రీబాలాత్రిపుర సుందరీ సమేత సోమేశ్వరస్వామి, వెంటూరులోని పార్వతి సమేత సోమేశ్వరస్వామి, రాయవరంలోని పార్వతి సమేత రాజేశ్వరస్వామి, చెల్లూరులోని అగస్త్యేశ్వరస్వామి, అలాగే వివిధ గ్రామాల్లోని శైవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలోని సప్తగోదావరిలో పాడ్యమి దీపాలు వదులుతున్న మహిళలు

ద్రాక్షారామలో..

రామచంద్రపురం రూరల్: కార్తికమాసం చివరిరోజు సోమవారం మహిళలు చెరువులు, కాలువల్లో పాడ్యమి దీపాలను వదిలిపెట్టి తమ భక్తిప్రపత్తులు చాటుకున్నారు. దక్షిణ కాశీ ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరాలయంలో ఉన్న సప్త గోదావరి నదికి మహిళలు చేరుకుని కార్తిక దామోదరుడిని పూజించి అరటి డొప్పల్లో నేతి దీపాలు వెలిగించి వదిలి పెట్టారు. పురోహితులు మహిళలకు పోలమ్మ స్వర్గానికి వెళ్లిన కథను వివరించారు.

అగ్ని బాధితులకు వైఎస్సార్ సీపీ సాయం



బాధితులకు సాయం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మండపేట: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో వైఎస్సార్ సీపీ ఎప్పుడూ ముందుంటుందని వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు (నాగబాబు) అన్నారు. ఏడిద గ్రామ సీతానగరం రోడ్డులోని దేవుడు కాలనీలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమై, రెండు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. దీంతో గ్రామంలోని వైఎస్సార్ సీపీ నాయకులు స్పందించి తమకు తోచిన విధంగా ఆదుకున్నారు. సోమవారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పలివెల సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5,500 చొప్పున బాధితులకు అందించి 26 కేజీల రెండు బియ్యం ప్యాకెట్లను బాధితులు గేదెల రామలక్ష్మి, పలివెల వరలక్ష్మిలకు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కుడుపూడి రాంబాబు, తాతపూడి రాజేష్, వల్లూరి రామకృష్ణ, వాసిరెడ్డి అర్జున్, పరమట తరుణ్, వినుపురెడ్డి శివ,కొండేటి కాశీకృష్ణ, గంధం పుల్లాజీ, గారపాటి సాయి, చంద్రమళ్ల అజయకుమార్, ఆకుల వెంకటేష్ పాల్గొన్నారు.

బీసీ సంఘం అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తాం

జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



సమావేశంలో పాల్గొన్న బీసీ నాయకులు

మండపేట: బీసీల్లోని అన్ని కులాలనూ సమన్వయం చేసుకుంటూ జాతీయ బీసీ సంఘం అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు వెళతామని జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, ఆ సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోన సత్యనారాయణలు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలో బీసీ సంఘ సమావేశం నిర్వహించినట్టు సంఘ సభ్యుడు పెంకే గంగాధర్ తెలిపారు. బురుగుంట చెరువు సమీపంలోని చౌడేశ్వరీ కల్యాణ మంటపంలో పట్టణశాఖ అధ్యక్షుడు మల్లువలస గణపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ నాయకులు పలు అంశాలను చర్చించారు. సంఘాన్ని పటిష్ఠపరచడానికి సభ్యులంతా కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు వీరమల్లు శ్రీనివాస్, ఒంపోలు పోలరాజు, పెంకే గంగాధర్, విన్నకోట రాధాకృష్ణ ప్రసాద్, పంపన శ్రీనివాస్, కాశిన కాశీ విశ్వనాథ్, కోటిపల్లి కృష్ణ, వెదురుపర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వరుని దర్శించుకున్న సీఎం కార్యదర్శి



ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో వేదాశీర్వచనం అందుకుంటున్న ఐఏఎస్ ప్రద్యుమ్న కుటుంబం

రామచంద్రపురం రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యదర్శి, ఐఏఎస్ అధికారి పీఎస్ ప్రద్యుమ్న కుటుంబ సమేతంగా ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామిని సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ఈఓ, దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గాభవాని ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. భీమేశ్వరస్వామిని, మాణిక్యాంబా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం బేడా మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈఓ వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట రామచంద్రపురం ఆర్డీఓ దేవరకొండ అఖిల, సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం



ఎయిడ్స్ నిర్మూలన ర్యాలీ నిర్వహిస్తున్న రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులు

మండపేట: రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మారేడుబాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో సోమవారం ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో కలిసి క్లబ్ సభ్యులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ టీకేవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలేజి నుంచి ప్రారంభమైన ర్యాలీ మారేడుబాక వంతెన వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా అధ్యాపకుడు ఆనందరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాధి నిర్మూలనకు అవసరమైన మార్గాలను వ్యాధి సోకిన వారికి తెలపాలన్నారు. అనంతరం వ్యాసరచన, చర్చావేదిక నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్, అధ్యాపకులు కె. శ్రీనివాసరావు, చాపల అభినవ్, రాజేష్, దిలీప్ కుమార్, చంటి తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లపై అధికారుల దృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రంగారావు

మండపేట: ఆస్తిపన్ను వసూళ్లపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించారు. ఇంటి, ఖాళీస్థలాల పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ నెలాఖరు నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో సూపర్‌వైజర్లు, నోడల్ ఆఫీసర్లకు కమిషనర్ టీవీ రంగారావు సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి, ఖాళీస్థలాలు, కుళాయి పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్సులపై దృష్టి సారించామన్నారు. ఇందుకోసం సచివాలయ, మున్సిపల్ కార్యాలయాల సిబ్బందికి పలు సూచనలు చేసి వసూళ్లకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ఆస్తి పన్నులు వసూలు చేయాలన్నారు. పన్ను వసూళ్ల లక్ష్యాలు చేరుకోలేని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. సమావేశంలో ఆర్వో జేవీఎస్ శాస్త్రి, డీఈ కె. శ్రీనివాస్, టీపీవో ఎ. శ్రీధర్, ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, జేఏవో సత్యనారాయణమూర్తి, ఏఈలు పవన్‌కుమార్, బి. ఆంజనేయులు, ఆర్ఐలు ఏజేఎస్ శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, మెప్మా ఏఎంఎం పెండ్యాల సజాత తదితరులు పాల్గొన్నారు.

మండపేట మున్సిపల్ అధికారులు

కమిషనర్	9849905809
మేనేజర్	9849908186
డీఈ	9849769340
ఏఈ	9849906527
ఆర్వో	9849743832
ఆర్ఐ	7702155588
టీపీవో	9849986208
ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్	9849986209
ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్	9849639629
జేడీ పశు సంవర్థక శాఖ	8985488562
హౌసింగ్ డీఈ	7093930423
హౌసింగ్ ఏఈ టౌన్	7093930491
రూరల్ సీఐ, టౌన్ ఇన్‌చార్జ్	9440796537
టౌన్ ఎస్సై	8332957926
లేబర్ ఆఫీసర్	9492555059
ఫైర్ ఆఫీసర్	9963727741
ఇన్‌చార్జ్ ఆర్టీవో	9154294653
పోస్టుమాస్టర్	08855231890
ఎక్సైజ్ సీఐ	9440902412
సబ్ రిజిస్ట్రార్	7093921407

ఫ్లెక్సీలు తొలగించారు

సాక్షి ఇంపాక్ట్



అంగర గాంధీ సెంటర్‌లో అధికార పార్టీ నాయకులతో దర్శనమిచ్చిన ఫ్లెక్సీ (ఫైల్)



ఫ్లెక్సీని తొలగించిన తర్వాత..

కపిలేశ్వరపురం: ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా మండల అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారంటూ ‘సాక్షి’ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు సంబంధించిన అధికారులు స్పందించారు. ‘ఎన్నికల కోడ్ అమలు చేయని అధికారులు’ – ఎక్కడికక్కడ ఫ్లెక్సీల దర్శనం’ శీర్షికన నవంబర్ 30న వార్త ప్రచురితమైంది. అంగర గ్రామంలో పలుచోట్ల వివిధ రాజకీయ పార్టీలవారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఆది, సోమవారాల్లో తొలగించారు. పంచాయతీ అధికారుల చర్యను పలువురు ప్రశంసించారు.

కపిలేశ్వరపురం మండలం అధికారులు

ఎ.శాంతి	మండల ప్రత్యేకాధికారి	9154409527
చిన్నారావు	తహసీల్దార్	8008803196
వెంకటేశ్వరరావు	డిప్యూటీ తహసీల్దార్	9441814301
కేవీఎస్ రమేష్‌కుమార్	ఏఓ, వ్యవసాయ శాఖ	8331056560
డా.పీఎన్ఎస్‌డి రత్నకుమారి	వైద్యాధికారి, అంగర	9247861182
డా.కె.విజయదీపిక	వైద్యాధికారి అచ్యుతాపురం	9182650968
డా.సీహెచ్.రాకేష్ కృష్ణ చౌదరి	వైద్యాధికారి, వాకతిప్ప	9742129535
కె.తాతారావు	ఎంఈఓ, విద్యాశాఖ	9492479542
కె.శ్రీనివాసరెడ్డి	ఏఈ, హౌసింగ్	7093930492
వీరభద్రరాజు	ఆర్‌డబ్ల్యూఎస్	9440387471
ఎస్.షాలెంరాజు	ఏఈ విద్యుత్ శాఖ	9440812645
డా.సీహెచ్.ఇందుప్రియ	వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, కేపీపురం	9059032457
డా.వీవీరమణమూర్తి	వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, అంగర	9989789978
అధికారి గజలక్ష్మి	సీడీపీఓ మండపేట ప్రాజెక్ట్, ఐసీడీఎస్	8500758785
త్రిమూర్తులు	ఏఈ ఇరిగేషన్ ఆలమూరు సెక్షన్	9989329772
సుబ్రహ్మణ్యం	ఏఈ ఇరిగేషన్ కోటిపల్లి సెక్షన్	9908484824
అజీజ్	ఏఈ, ఇరిగేషన్ రామచంద్రపురం సెక్షన్	8500786756
వి.సుజాత	ఏఈ, ఇరిగేషన్ ద్రాక్షారామ సెక్షన్	7702322777
దొరరాజు	సీఐ, మండపేట రూరల్	9440796537
డి.రవికుమార్	ఎస్సై, అంగర పోలీస్ స్టేషన్	9440900770
సాయి చంద్రిక	ఏఈ డ్రెయిన్స్, రామచంద్రపురం	8886066939
వై.వెంకటేశ్వరరావు	డిప్యూటీ ఈఈ, ఆర్అండ్‌బీ, ఆర్సీపురం	9440818285
వి.వెంకటరమణ	ఏఈ, ఆర్అండ్‌బీ, మండపేట సబ్‌డివిజన్	9440818537
జి.దుర్గాప్రసాద్	ఏపీఎం, ఐకేపీ	9652304198
డేవిడ్‌రాజు	ఎఫ్‌డీఓ, మత్స్యశాఖ	9948029350
కె.రవికిరణ్	ఏపీఓ, ఎన్ఆర్ఈజీఎస్	7702072981
డీవీ రాఘవులు	మండల ఇంజినీరింగ్ అధికారి	9966526720
కామేశ్వరరావు	ఎండోమెంట్ అధికారి	9908792945
పేపకాయల భాస్కరరావు	మేనేజర్, ఆర్టీసీ, ఆర్సీపురం డిపో	7382825536
కేడీఎస్ఎస్‌కుమార్	మేనేజర్, ఆర్టీసీ, రావలపాలెం డిపో	9959225537
వెంకటేశ్వరరావు	ఏఎస్‌డబ్ల్యూఓ, సోషల్‌వెల్ఫేర్	9492168780
కె.శివనాగమల్లేశ్వరరావ	కార్మికశాఖ అధికారి	9492555059
డీఎస్ఎస్ మూర్తి	ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్	9849352664
నాగేశ్వరరావు	ఎక్సైజ్ సీఐ ఆలమూరు	9701287828
కోటేశ్వరరావు	ఉద్యాన శాఖాధికారి	8712625210